క్లుప్తంగా

చెకుముకి పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రేపల్లె: పట్టణంలోని ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూలులో జనవిజ్ఞాన వేదిక గురువారం నిర్వహించిన చెకుముకి పోటీల్లో రామకృష్ణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. వారిని స్థానిక పాఠశాలలో కరస్పాండెంట్ కుర్రా అవర్ణ అభినందించారు. విద్యార్థులు సంవర్ధన్, బెనర్జీ శివసాయిరామ్, టి.అస్మిత్‌కృష్ణలు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. పాఠశాల ప్రెసిడెంట్ డాక్టర్ మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా చెకుముకి టాలెంట్ టెస్ట్

బాపట్ల అర్బన్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నర్సాయపాలెం గురుకుల పాఠశాలలో గురువారం నిర్వహించారు. జేవీవీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర నాయకుడు కోటా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రథమ స్థానంలో నర్సాయపాలెం గురుకుల పాఠశాల నిలవగా.. ద్వితీయ స్థానాన్ని వెదుళ్ళపల్లి జెడ్పీ హైస్కూల్ దక్కించుకున్నట్లు తెలిపారు.

ఎస్టీయూ మండలాధ్యక్షుడిగా గుడారంకయ్య

కర్లపాలెం: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) మండల శాఖ అధ్యక్షుడిగా వై.గుడారంకయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపీ రాజుపాలెం ఉర్దూ పాఠశాలలో గురువారం ఎస్టీయూ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించి, మండల శాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి ఒ.శ్రీనివాసరావు కోశాధికారి బి.సబ్బారావు, గౌరవ అధ్యక్షుడిగా పి.రామారావు, కౌన్సిలర్లుగా ఎన్‌బీ.సుభానీ, బి.వెంకటేశ్వర్లు, బి.నాగరాజు, బి.పరిశుద్ధరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ మండల శాఖ మాజీ అధ్యక్షుడు పి.పరిశుద్ధరావు, బాపట్ల జిల్లా అధ్యక్షుడు బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఖాజీపాలెం క్రీడాకారుల పతకాల పంట



పిట్టలవానిపాలెం: మండలంలోని ఖాజీపాలెం కేవీఆర్, కేవీఆర్ అండ్ ఎంకేఆర్ కళాశాల క్రీడాకారులు ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల అథ్లెటిక్స్ స్త్రీ, పురుషుల పోటీల్లో రన్నర్స్‌గా నిలిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి.శివప్రసాద్ తెలిపారు. గురువారం క్రీడాకారులను కళాశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులుగా జరుగుతున్న అథ్లెటిక్స్‌లో డిగ్రీ కళాశాల క్రీడాకారులు 20 పతకాలు సాధించినట్లు తెలిపారు. అందులో మూడు బంగారు పతకాలు, నాలుగు వెండి, రెండు కాంస్య పతకాలు ఉన్నాయని, ఓవరాల్ చాంపియన్‌షిప్ పొందినట్లు తెలిపారు. ఆచార్యనాగార్జున విశ్వవిద్యాలయం తరుపున ఆలిండియా 5 వేల మీటర్ల పరుగు పందెం పోటీలకు శ్యాం అనే విద్యార్థి ఎంపికైనట్లు తెలిపారు. విజేతలను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ శ్రీనివాసకుమార్, వెంకటశివరామరాజు, జాయింట్ సెక్రెటరీ ఎం.కృష్ణంరాజు, పీడీ రామకృష్ణారెడ్డి అభినందించారు.

ఉద్యోగాలకు 27 మంది ఎంపిక

వేమూరు: మినీ జాబ్ మేళాలో 27 మంది అభ్యర్థులను ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగిందని జిల్లా నైపుణాభివృద్ధి సంస్థ అధికారి తమ్మాజీ రావు తెలిపారు. వేమూరు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో గురువారం మినీ జాబ్ మేళా నిర్వహించారు. జాబ్ మేళాకు 74 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 27 మందిని ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. యంగ్ ప్రొఫెషనల్ హారిక మాట్లాడుతూ నేషనల్ కేరీర్ సర్వీస్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలను పొందటం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ డవలమెంట్ స్పెషల్ అధికారి శివనాగరాజు, ప్లేస్మెంట్ అధికారి శ్రీనివాస్, నైపుణ్యాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

వీల్‌చైర్ అందజేత

కర్లపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు చల్లా రామయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోన రఘుపతి దివ్యాంగులకు వీల్‌చైర్‌లు, కర్రలు పంపిణీ చేశారు. కొండముది ఆదాం, ఆట్ల కొండలరెడ్డికి వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

దేవుని మార్గ అనుసరణీయం

బాపట్ల అర్బన్: దేవుని పట్ల విశ్వాసంతో మానవుడు నైతిక, విలువలతో జీవించాలని వివేక సర్వీస్ సొసైటీ కార్యదర్శి అంబటి మురళి కృష్ణ అన్నారు. వెదుళ్ళపల్లి , తులసీ నగర్ వివేక సర్వీస్ సొసైటీ ఆవరణలో సెమీ క్రిస్మస్ వేడుకలను గురువారం రాత్రి ఘనంగా నిర్వహించారు. సొసైటీ అధ్యక్షుడు ఎస్‌వీవీ నాగరాజు కేక్ కట్ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అంబటి మురళీకృష్ణ మాట్లాడుతూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుమనే సందేశం ఏసుక్రీస్తు బోధించారన్నారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివేక విద్యాశ్రమ్ హై స్కూల్ డైరెక్టర్ పుట్ట పోతురాజు రెడ్డి, లిటిల్ జెమ్స్ డైరెక్టర్ మొవ్వ లక్ష్మి సుభాషిణి, సాంబశివరావు, సహకార సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

- వాడ వాడలా సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు
- కేకులు కట్‌చేసి, సంబరాలు చేసుకున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు
- పేదల జీవన ప్రమాణాలు మెరుగు పరిచారన్న ఎమ్మెల్యే రఘుపతి
- సంక్షేమ సారథికి శుభాకాంక్షలు తెలిపిన రేపల్లె, వేమూరు సమన్వయకర్తలు

జన హృదయ నేత జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. వాడ వాడలా వైఎస్సార్ సీపీ శ్రేణులు కేకులు కట్ చేసి, సంబరాలు చేసుకున్నారు. విద్యా విప్లవంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి, సంక్షేమ వరాల జల్లులతో పేదల జీవన ప్రమాణాలు మెరుగు పరిచారని ఎమ్మెల్యే కోన రఘుపతి, రేపల్లె, వేమూరు వైఎస్సార్ సీపీ సమన్వయకర్తలు ఈవూరి గణేష్, వరికూటి అశోక్ బాబు కొనియాడారు. పార్టీ శ్రేణులతో కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. పేదలకు భోజనం, ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ప్రజా నేతను తమకందించారని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు.



కర్లపాలెంలో కేక్ కట్‌చేసిన ఎమ్మెల్యే కోన రఘుపతి



వేమూరులో కేక్ కట్ చేసిన వరికూటి అశోక్ బాబు



పీవీపాలెం: వైఎస్సార్ సీపీ నాయకుల సంబరాలు



కేక్ కట్ చేస్తున్న మోపిదేవి హరనాథబాబు

కర్లపాలెం: రాష్ట్రంలో సంక్షేమ పాలన అందిస్తూ ప్రజల ఆశీస్సులు పొందుతున్న సీఎం జగన్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే కోన రఘుపతి ఆకాంక్షించారు. సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలను స్థానిక వైఎస్సార్ కూరగాయల మార్కెట్ వద్ద ఘనంగా నిర్వహించారు. కేక్‌ను ఎమ్మెల్యే కోన రఘుపతి కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. పార్టీ మండల కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పిట్ల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ యారం వనజ సీఎం జగన్ పుట్టినరోజు కేక్‌ను కట్‌చేసి, నాయకులకు ఆఫీస్ సిబ్బందికి పంచిపెట్టారు. సచివాలయంలో సర్పంచ్ నక్కా లలితకుమారి, ఏట్రవారిపాలెం సచివాలయంలో సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి, పాతనందాయపాలెంలో సర్పంచ్ కావూరి చిట్టెమ్మ ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.

పిట్టలవానిపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు గురువారం మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించారు. ఖాజీపాలెంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, మోదుగుల ప్రభాకర్ రెడ్డి, చిరసాని రామిరెడ్డి అల్లూరు శివారు రెడ్లపాలెంలో యువజన విభాగం మండల మాజీ కన్వీనర్ వాలివెంకట శివారెడ్డి, రెడ్డిపాలెంలో ఎంపీటీసీ దొంతిరెడ్డి సింధు, కోమలిలో గ్రామ సర్పంచ్ శ్యామల నాగిరెడ్డి, ఎంపీటీసీ చెన్నుబోయిన గంగయ్య, పిట్టలవానిపాలెంలో గ్రామ సర్పంచ్ బొలగాని అరుణకుమారి సుబ్బారావు, మండల ఉపాధ్యక్షుడు చేబ్రోలు కృపానందం, అలకాపురంలో సర్పంచ్ మంతెన గంగరాజు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు మండే విజయ్‌కుమార్, బడుగు ప్రకాశరావు కేక్‌లు కట్ చేసి, సీఎంకు శుభాకాంక్షలు తెలియజేశారు. సీహెచ్‌సీలో రోగులకు పండ్లు ,రొట్టెలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ బాపట్ల జిల్లా మహిళా అధ్యక్షురాలు యేట్ర అశ్వినిరెడ్డి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

నిజాంపట్నం: ఎంపీ మోపిదేవి సోదరుడు మోపిదేవి హరనాథబాబు స్థానిక జెడ్పీ హైస్కూల్లో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్మదిన కేక్ కట్ చేసి చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ముత్తుపల్లి, అడవులదీవి, కొత్తపాలెం గ్రామాల్లో సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కన్నా శ్రీనివాసరావు, మోపిదేవి శ్రీనివాసరావు, ఎంపీటీసీ నాజర్‌ఖాన్ పాల్గొన్నారు.

నగరం: ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య నగరంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని అకాంక్షించారు. బర్త్‌డే కేక్‌ను కట్ చేశారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ మాన్యం నాగమణి, సర్పంచ్ ఇంకోల్లు రామకృష్ణ, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి కోటేశ్వరావు, మాజీ ఎంపీపీ చందోలు దేవదాసు, నాయకులు పాల్గొన్నారు.

రేపల్లె: మున్సిపల్ చైర్ పర్సన్ కట్టా మంగ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించారు. కేక్ కట్‌చేసి ముఖ్యమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పట్టణ, రూరల్ కన్వీనర్‌లు గడ్డం రాధాకృష్ణమూర్తి, గాదె వెంకయ్యబాబు, వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, ఎంఈఓ నవీన్‌కుమార్, వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్‌లు, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని కేఎస్ఆర్ రెసిడెన్సీలో బీసీ సంఘం నాయకులు కాటూరి శివనాగబాబు కేక్ కటింగ్ నిర్వహించారు. బీసీ సంఘ నాయకులు బొర్రా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి, నైట్ షల్టర్‌లోని వృద్ధులకు భోజనాలు పంపిణీ చేశారు.

రేపల్లె రూరల్: పేటేరు పంచాయతీలో వైఎస్సార్ సీపీ మండల ఉపాధ్యక్షురాలు రావు నెహ్రూలక్ష్మి, సర్పంచ్ కనపర్తి వసుమతి సీఎం వైఎస్ జగన్ జన్మదిన కేక్‌ను కట్‌చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. అరవపల్లి గ్రామంలో సర్పంచ్ లోయా బాబూనాంచారయ్య జన్మదిన కేక్‌ను కట్‌చేశారు. మండల సర్పంచ్‌ల ఫోరం ఆధ్వర్యంలో పేటేరులోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

అమర్తలూరు(వేమూరు): మండల కేంద్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు కేక్ కట్ చేశారు. ఎంపీపీ రాపర్ల నరేంద్ర, జెడ్పీటీసీ మూల్పూరు లావణ్య, బొట్టు మోషే, గోళ్లమూడి అశోక్, సర్పంచ్‌లు కిరణ్, నాగేశ్వరరావు, దేవరకొండ రాము, వైఎస్ ఎంపీపీ కూచిపూడి శ్రీనివాసరరావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వేమూరు: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటరులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ఎంపీపీ యల్లమాటి మోహన్, జెడ్పీటీసీ గాజుల హేమలత, వైఎస్ ఎంపీపీ షేక్ బాజీ, మండలాధ్యక్షుడు బొల్లిముంత ఏడుకొండలు, కో-ఆప్షన్ మెంబరు తలతోటి సువర్ణరావు, మాజీ ఎంపీపీ బొల్లిశెట్టి ప్రభాకరావు తదితరులు పాల్గొన్నారు.

బాపట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని వైఎస్సార్ సీపీ నాయకులు గాదె మధుసూదనరెడ్డి పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలను పటేల్ నగర్‌లోని తన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లం గోపికృష్ణ, జిట్టా శ్రీనివాసరావు, భోగిరెడ్డి రమేష్‌రెడ్డి, పటాన్ అజీమ్‌ఖాన్, విజయ్, రాజేష్ జెరూసలేం, గిరిజారాణి తదితరులు పాల్గొన్నారు.

వలివేరు(వేమూరు): సంక్షేమ పథకాలు రథసారధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు ఘనంగా నిర్వహించారు. చుండూరులోని వలివేరు గ్రామంలో కేక్ కట్ చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ పంది పాటి ఏసు, జెడ్పీటీసీ దాట్ల సౌజన్య, మండలాధ్యక్షుడు అన్నపరెడ్డి రఘురామి రెడ్డి, తమ్మా బసివిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గాదె శివరామ కృష్ణారెడ్డి. అన్నపరెడ్డి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటిలో జగనన్నపై ప్రేమ



చినగాదెలవర్రు(వేమూరు): సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి వినూత్న జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కారుమూరి వెంకటరెడ్డి. చుండూరు మండలం చినగాదెలవర్రు గ్రామం చెరువులో 'మా నమ్మకం నువ్వే జగనన్న' అక్షర రూపం ప్రదర్శించారు. దీనిని డ్రోన్ కెమెరా ద్వారా చిత్రీకరించారు.



నగరం: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ శ్రీకృష్ణయ్య



కేక్ కట్‌చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టా మంగ



కేఎస్ఆర్ రెసిడెన్సీలో బీసీ సంఘ నాయకులు



పేటేరులో కేక్ కట్‌చేస్తున్న నెహ్రూ లక్ష్మి



వేడుకల్లో గాదె మధుసూదనరెడ్డి

సచివాలయాలతో ప్రజల ముంగిటకే పాలన



శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే కోన రఘుపతి

కర్లపాలెం: ముఖ్య వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన గ్రామ సచివాలయాల వ్యవస్థతో పరిపాలన ప్రజల ముంగిటకు వచ్చిందని ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. బుద్దాం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం సచివాలయం వద్ద జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థతో అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు వారి ఇంటికే అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు యల్లావుల ఏడుకొండలు, ఏఎంసీ చైర్మన్ దొంతిబోయిన సీతారామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పిట్ల వేణుగోపాల్ రెడ్డి, వైస్ ఎంపీపీలు పందరబోయిన సుబ్బారావు, కాగిత బుల్లియ్య, ఎంపీటీసీ గొర్ల కమల, ఆసిఫ్ అలీ, నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ అబద్ధపు వాగ్దానాలు నమ్మొద్దు

బాపట్ల అర్బన్: మండలంలోని వెదుళ్లపల్లి గ్రామంలో రూ.40లక్షలతో నిర్మించిన సచివాలయాన్ని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి గురువారం ప్రారంభించారు. సీఎం వైఎస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా నాయకులు ఏర్పాటుచేసిన భారీ కేకును కట్ చేశారు. సచివాలయం పరిధిలో ఉన్న 1,580 ఇళ్లకు రూ.29కోట్ల మేరకు వివిధ సంక్షేమ పథకాలు చెప్పారు. రూ.20 కోట్లతో ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి ప్రారంభించామన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, ఎంపీపీ చిన్న పోతుల హరిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు కోట మునసలా రెడ్డి, బాపట్ల ఇన్‌చార్జి ఎంపీడీవో పులి శరత్ బాబు, పంచాయతీ రాజ్ డీఈ బి.రామారావు, ఏఈ ఆర్.మోహన్ రావు, పంచాయతీ కార్యదర్శి విజయసారథి పాల్గొన్నారు.

క్రీస్తు జన్మదినం ఎంతో పవిత్రం

జెడ్పీ చైర్‌పర్సన్ కె.హెనీ క్రిస్టీనా

భట్టిప్రోలు: క్రీస్తు జన్మదినం ఎంతో పవిత్రమైనదని జెడ్పీ చైర్‌పర్సన్ కె.హెనీ క్రిస్టీనా అన్నారు. స్థానిక కేఎస్‌కే కళాశాలలో గురువారం జరిగిన గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జెడ్పీ ఛైర్మన్ క్రిస్టీనా, కేఎస్‌కే ఎడ్యుకేషనల్ సొసైటీ, ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ ఫౌండర్ కె. సురేష్ కుమార్ దంపతులు కట్ చేశారు. విద్యార్థినులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్రిస్టీనా మాట్లాడుతూ క్రీస్తు నామం వల్ల ప్రశాంతత లభిస్తుందన్నారు. బీఈడీ, డిగ్రీ, ఇంటర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ విక్టర్, ఎం. భాస్కర్, స్వర్ణలత పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి.



క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో జెడ్పీ చైర్‌పర్సన్ దంపతులు

విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన సీఎం

- ఎంపీ మోపిదేవి వెంకట రమణరావు
- 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వ ట్యాబులు పంపిణీ



గుళ్లపల్లిలో ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీ మోపిదేవి, సమన్వకర్త ఈవూరి



ఐలవరంలో ట్యాబులతో విద్యార్థులు

చెరుకుపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు చేసి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అండగా నిలిచారని ఎంపీ మోపిదేవి వెంకట రమణరావు అన్నారు. గుళ్లపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఆయన పంపిణీ చేశారు. విద్యతోనే పేద విద్యార్థుల భవిష్యత్తు మారుతుందని బలంగా నమ్మిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అని కొనియాడారు. ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. మండలంలోని 486 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేశారు. పాఠశాల ఆవరణలో జగనన్న పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయించారు. వైసీపీ రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఈవూరి గణేష్, ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్, జెడ్పీటీసీ మరివాడ పావని, తహసీల్దారు కె.వెంకటేశ్వర్లు, ఎంఈవోలు టి.నవీన్‌కుమార్, పులి లాజర్, హెచ్‌ఎం కోనేటి కవిత, నాయకులు పాల్గొన్నారు.

రేపల్లె రూరల్: రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలను, పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల జిల్లా ఉప విద్యాశాఖాధికారి జి.వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వం 8వ తరగతి విద్యార్థులకు అందజేసిన ట్యాబ్‌లను మండలంలోని నల్లూరుపాలెం జెడ్పీ హైస్కూలులో గురువారం పంపిణీ చేశారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులతో అర్థమయ్యే రీతిలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తరగతులు జరుగుతున్నాయన్నారు. ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కేసనశెట్టి సురేష్, హెచ్‌ఎం నల్లూరి స్వర్ణలత, వివిధ హెచ్‌ఎంలు కె.లక్ష్మీ నారాయణ, కె.ప్రభాకరరావు, బి.ఉదయ భాస్కరరావు, ఎంపీఎస్ శేషగిరిరావు, పి.శివన్నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నల్లూరుపాలెం పాఠశాలలో ట్యాబులతో విద్యార్థులు



పీవీపాలెం: ట్యాబులు అందజేస్తున్న విజయ్‌కుమార్

ట్యాబులతో విజ్ఞానం పెంపొందించుకోవాలి


పిట్టలవానిపాలెం: విద్యార్థులు ట్యాబుల ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు మండే విజయ్‌కుమార్ అన్నారు. మంతెనవారిపాలెంలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన ట్యాబులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉయ్యూరి లీలా శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు బోరుగడ్డ ఆదాం, కుంతం ప్రసన్నరాజు, అల్లూరు మాజీ సర్పంచ్ బడుగు ప్రకాశరావు, గుమ్మడి సీతయ్య, హెచ్‌ఎం శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపల్లె: మున్సిపల్ చైర్ పర్సన్ కట్టా మంగ రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ట్యాబ్‌లను పట్టణంలోని మున్సిపల్ హై స్కూలులో గురువారం పంపిణీ చేశారు. 65 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్‌కుమార్, కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, ఎంఈవో రత్న శ్రీధర్, హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


నగరం: ఎంపీపీ చింతల శ్రీకృష్ణయ్య ఎంపీడీఓ కార్యాలయలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. గుణాత్మకమైన విద్యను అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తుందని ఆయన అన్నారు. 274 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఎం ప్రమీల, ఎంపీడీవో చక్రపాణి ప్రసాద్, ఎంఈవో కొలసాని హరిబాబు పాల్గొన్నారు.

భట్టిప్రోలు: ఐలవరం జెడ్పీ హైస్కూల్‌లో 82 మంది 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌ల పంపిణీ చేశారు. సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు, ఎంపీపీ దావూరి వెంకట లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, కో-ఆప్షన్ సభ్యులు షేక్ సలీం, ఎంఈవో నీలం దేవరాజు, ఉప సర్పంచ్ కర్రా కిషోర్, విద్యా కమిటీ చైర్ పర్సన్ కుసుమ కుమారి, హెచ్‌ఎం మాచర్ల మోహన్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. చుండూరు మండలం యడ్లపల్లి ఆలపాటి వెంకట్రామయ్య జెడ్పీ హైస్కూల్‌లో 98 మంది విద్యార్థులకు జెడ్పీటీసీ సభ్యురాలు దాట్ల సౌజన్యమోహన్‌రెడ్డి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. హైస్కూల్ హెచ్‌ఎం కుర్రా శ్రీనివాసరావు, సర్పంచ్ ఎస్కే ముంతాజ్, ఎంపీటీసీ ప్రసన్నకుమారి, సర్పంచులు పి. ఏసు, కుంచాల భగవద్గీత వెంకట రెడ్డి, ఎంపీటీసీలు నాగేంద్రరెడ్డి, వై.ఎస్తేరు రాణి, ఉప సర్పంచ్ వి.వెంకట్రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వేమూరు: జెడ్పీటీసీ గాజుల హేమలత వేమూరు ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేశారు. వైఎస్ ఎంపీపీ షేక్ బాజీ, కో-ఆప్షన్ మెంబరు తలతోటి సువర్ణరావు, గాజుల భాను ప్రకాశ్, బొల్లి శెట్టి ప్రభాకరావు, దొప్పలపూడి జ్యోతిబాబు పాల్గొన్నారు.



నగరంలో విద్యార్థులకు ట్యాబులు పంపిణీ



రేపల్లె: ట్యాబ్ అందజేస్తున్న చైర్ పర్సన్ కట్టా మంగ